# దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకున్న సఫైర్ అపార్ట్మెంట్ వాసులు.

**ముఖ్య అతిథిగా యూత్ అధ్యక్షుడు విజయ్ రాజు**

**శంకర్ పల్లి,అక్టోబర్13(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో సఫైర్ అపార్ట్మెంట్ వాసులు దసరా పండగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ అధ్యక్షుడు విజయరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో దసరా ఒకటి అని తెలిపారు.అశ్వియుజ మాసంలో ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు.చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారని వెల్లడించారు.దీనిని పది రోజులపాటు జరుపుకుంటారని తెలిపారు. ముందు నవరాత్రుల దుర్గపూజ ఉంటుందని, అశ్వయుజ శుద్ధ పౌర్ణమి నుండి అశ్వయుజ శుద్ధ నవమి వరకు 9 రోజులు దేవీ నవరాత్రులు, పదవరోజు విజయదశమి జరుపుకుంటారని తెలిపారు.ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగన్నారు.ఈ పండుగను నవరాత్రి,శరన్నవరాత్రి అని కూడా ఉంటారని





తెలిపారు. కొందరు ఈ పండగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవికి,తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవికి,తర్వాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. తెలంగాణలో ఈ తొమ్మిది రోజులు అమావాస్య నుండి నవమి వరకు బతుకమ్మ ఆడతారు.పదవ రోజు విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మిచెట్టుపై పెట్టిన తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు ఈ సందర్భంగా రావణ వధ,జమ్మి ఆకుల పూజ చేయటం ఆచారంగా వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చైత్రిక, మాణిక్ రెడ్డి,గోవింద్,అంజిరెడ్డి,మైపాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి, లక్ష్మి, రాములు, రాముడు, ఉత్తం, చరణ, సాయి, రాజేంద్ర, అంజన,చందు,మధు,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పండగపూట విషాదం..



**కామారెడ్డి,అక్టోబర్ 13(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం నందివాడ గ్రామంలో పండగపూట విషాదం నెలకొంది. క్షణికావేశం ఇద్దరు పిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.దసరా పండుగ వేళ కొత్త బట్టలు వేసుకొని సరదాగా గడపాలని ఆశించిన ఆ చిన్నారులు కాలగర్భంలో కలిసిపోయారు.ఓ తండ్రి చనిపోతూ ఇద్దరు పిల్లల్ని బావిలో తోసేసిన ఘటన తాడ్వాయి మండలం నందివాడ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన చిట్టపు శ్రీనివాస్ పండగ రోజు పిల్లలతో కలిసి పాలపిట్టను చూడటానికి వెళ్ళాడు. తండ్రితో చిన్నారులు విగ్నేష్ ఏడు సంవత్సరాలు అనురీత్ అయిదు సంవత్సరాలు కొత్త బట్టలు వేసుకొని సంతోషంగా వెళ్లారు.అయితే గ్రామ శివారులో ఇద్దరు చిన్నారులు మృతదేహాలు బావిలో పైకి తేలాయి.తండ్రి శ్రీనివాస్ చెప్పులు భావి గట్టుపై ఉండడంతో అతను కూడా చనిపోయి ఉంటాడని గ్రామస్తులు బావిలో గాలింపు చేపట్టారు.బావిలో తండ్రి శ్రీనివాస్ మృతదేహం లభ్యమయింది.దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. చిన్నారులను తండ్రిని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు.తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హైదర్ గూడలో దసరా ఉత్సవాలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 13**అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడలో దసరా ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి.చారిత్రక చిన్న అనంతగిరి శివాలయం కేంద్రంగా ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో అత్తాపూర్ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా 85 అడుగుల భగవద్వజం ఆవిష్కరణ జరిగింది.

# నిమజ్జనానికి తరలిన దుర్గమ్మ





**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ 20వ వార్షికోత్సవంలో భాగంగా నెలకొల్పిన దుర్గ అమ్మవారు తొమ్మిది రోజులపాటు ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగిందని ఆదివారం ఆ దుర్గమ్మ వారిని నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో దుర్గమ్మ వారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగిందని,దేవి శరన్నవరాత్రులు ముగించుకొని అమ్మవారు ధరించిన చీరలు లడ్డు వేలంపాట వేసి గ్రామ మహిళలచే కోలాటం భజన కార్యక్రమాలు నిర్వహించి స్థానిక మల్కా చెరువులో నిమజ్జనానికి తరలించామన్నారు.ఆ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్,కర్ణాకర్ చంద్రకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి,వినయ్ గౌడ్,జిబి స్వామి, జాలరవి, నాగరాజు, తాడ మహేష్, శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక మాత ఆలయంకు విరాళం..



**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)** మండలంలోని నస్కల్ లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయంనికి అర్చకులుగా నస్కల్ గ్రామానికి చెందిన దేశెట్టి యాదగిరి సంవత్సరం పాటు పూజారిని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం జరిగింది.అలాగే చల్మెడ గ్రామానికి చెందిన నాలం విజయ్ 14 తులాల వెండిని తోపాటు తప్పుకు మాణిక్యాలను విరాళాల రూపంలో బహుకరించారు.ఈ కార్యక్రమంలో దాతలు నాలం విజయ్,దేశెట్టి యాదగిరి,నాతి లక్ష్మి గౌడ్,వెంకట్ స్వామిగౌడ్,వంశీ గౌడ్,నర్సగౌడ్,ఎర్ర గౌడ్,ప్రవీణ్ గౌడ్,అంజా గౌడ్,రామాగౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హస్నాబాద్ లో ఘనంగా విజయదశమి వేడుకలు..



**అందోల్,అక్టోబర్ 13** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో దసరకు విజయదశమి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది.గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలతో పట్లోల తరమ్మా పటేల్ సాని ఇంటికి పోయి గుర్రంపై చావుడి వద్దనుండి భారీ భజంత్రీలతో వారి అల్లుడు తాజా మాజీ రాయికోడ్ మండలం బీజేపీ అధ్యక్షులు సతీష్ కుమార్ పటేల్ ని గ్రామ ప్రజలు ఊరేగింపుగా జమ్మి చెట్టువద్దకు తీసుకెళ్లారు.బ్రాహ్మణ పంతులు ప్రమోద్ కులకర్ని పూజలు నిర్వహించి,సతీష్ పటేల్ పూజ అనంతరం వారి చేతులతో జమ్మి ఆకును తెంపిన తర్వాత గ్రామ ప్రజలందరూ ఆ చెట్టుకు పూజలు చేసి జమ్మి ఆకులను తెంపుకొని ఒకరికొకరు అలైబలై తీసుకొని ఆ లింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రేమ ఆప్యాయలతో అనురాగాల మధ్య కులమతాలకు అతీతంగా ఏ చిన్న సంఘటన జరగకుండా గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా విజయదశమి పండుగ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ హనుమంతు,మాజీ ఎంపీటీసీ విట్టల్,రాష్ట్ర ముదిరాజ్ నాయకులు యాదవ్ ముదిరాజ్,కాంగ్రెస్ యువనాయకుడు సారాఅశోక్.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్,కాంగ్రెస్ నాయకులు ఆనంద్, సారా సుభాష్,బీజేపీ రాయికోడ్ మండలం అధ్యక్షులు నగేష్ ముదిరాజ్,తాజా మాజీ ఉపసర్పంచ్ జైపాల్,బీఆర్ఎస్ రాయికోడు మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, పుర్ర నర్సింలు, ముదేళ్ల విట్టల్,ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు చిలపల్లి శ్రీనివాస్, శ్రీశైలం, రవి,కోడూరు అంజన్న,బోయిని సురేష్,దుర్గాభవని మాతా యూత్ సభ్యులు అబిలాష్, చింటూ, నర్సింలు, బోయిని శ్రీను, రాజీవ్ గాంధీ,నేటిగాంధీ,గ్రామ యువకులు జగదీష్ పటేల్ ,శివకుమార్ పటేల్,గంజి నారాయణ, సుధాకర్, నవీన్,దన్నరం శంకర్,కుమార్ మహానంద్, హరి, అరుణ్,రాహుల్, ప్రభూ పంతులు,శంషాయ్య, తదితరులు పాల్గొని భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## ఘనంగా దసరా పండుగ వేడుకలు





**నిజాంపేట,అక్టోబర్13(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా శనివారం దేవి శరన్నవరాత్రులను ముగించుకొని ఆయా గ్రామాలలో దసరా పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాషాయ జెండాను ఆవిష్కరించి మహిషాసుర మర్దిని దహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రులను ముగించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిషాసుర మర్దిని దహన కార్యక్రమం చేపట్టి కులాలకు అతీతంగా గ్రామస్తులు అందరూ కలిసి డప్పు చప్పుల మధ్య పాలపిట్టను వీక్షించేందుకు పెద్దమ్మ ఆలయం వద్దకు తరలి వెళ్లామన్నారు.ఆ దుర్గమ్మ వారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్,చంద్రకాంత్ గౌడ్, రంజిత్ గౌడ్, లక్ష్మణ్, కరుణాకర్,సిద్ధరామ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, కిష్టారెడ్డి,కోమ్మట సత్యనారాయణ,చీకోటి వెంకటేశం, వినయ్ గౌడ్,గెరిగంటి బాబు ప్రశాంత్ గౌడ్,శివకుమార్ గౌడ్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## పాలపిట్టను ఎగురవేసిన పల్లె రామచంద్రంగౌడ్..



**రామాయంపేట,అక్టోబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ ఎల్లమ్మ ఆలయంలో పాలపిట్టను ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 17 సంవత్సరాల నుంచి ఆనవాయితీని కొనసాగిస్తూ వస్తున్నామని తెలిపారు.చెడుపై మంచి గెలిచిన శుభ సందర్భంగా విజయదశమి పండగ జరుపుకుంటామని,ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో పాటు పాడి పంటలు పండించి ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు.అలాగే టిపిసి సేవాదళ్ మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు జహీర్ భాయ్ మాట్లాడుతూ...సనాతన ధర్మ రక్షకులకు దసరా పండగ శుభాకాంక్షలు కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవడం కేవలం మన భారత దేశంలోనే సాధ్యమన్నారు.విజయదశమి అని కూడా పిలువబడే దసరా భారతదేశంలో అత్యంత జరుపుకునే హిందూ పండుగలలో ఒకటి,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక,నవరాత్రి తొమ్మిది రోజుల పండుగ ముగింపును సూచిస్తూ దసరా పండుగ జరుపుకుంటారన్నారు. రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయాన్ని అలాగే గేదె రాక్షసుడు మహిషాసురునిపై దుర్గామాత సాధించిన విజయాన్ని స్మరిస్తూ జరుపుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు కలిసి వచ్చే రోజు దసరా అన్నారు.అనేది పురాతన పౌరాణిక కథల వేడుక మాత్రమే కాదు,ఇది ధైర్యసాహసాలు, ధర్మం,భక్తి కాలాతీత విలువలను గుర్తుచేస్తుందని అన్నారు.అది నేటికీ ప్రజలతో ప్రతిధ్వనిస్తుంది."దసరా" అనే పదం సంస్కృత పదాలైన "దశ" (అంటే పది),"హర" (ఓటమి అని అర్థం) నుండి ఉద్భవించింది,ఇది పది తలల రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయాన్ని సూచిస్తుంది.చెడుపై మంచి సాధించిన అంతిమ విజయానికి ప్రతీకగా తొమ్మిది రోజుల పాటు సాగిన భీకర యుద్ధం తర్వాత దుర్గాదేవి మహిషాసురుడిని ఓడించిన రోజును కూడా ఈ పండుగ సూచిస్తుంది. హిందూ సంస్కృతిలో,దసరా ధర్మానికి సంబంధించిన వేడుకగా పరిగణించబ డుతుందని అన్నారు. మెదక్ జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ కె విప్లవ కుమార్ మాట్లాడుతూ...అధర్మంపై ధర్మం విజయాన్ని సూచిస్తుంది.ఎంత శక్తివంతమైన దుష్ట శక్తులు కనిపించినా,మంచి ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని,శాశ్వతమైన సత్యాన్ని సూచిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి సిద్ధిరాములు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం.. కాలభైరవ హోమం

**హాజరైన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఏఎస్ పి నరసింహారెడ్డి**

**రామాయంపేట,అక్టోబర్ 13/** రామాయంపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మహాయాగం అభిషేకాలు, హోమం నిర్వహించారు.రామాయంపేట మండలం చెల్మెడ గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెప్పెట ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో యాగంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై పూజలో పాల్గొన్నారు.దేవి ఉపాసకులు బ్రహ్మ శ్రీ కోరిడే సుధీర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యంగరీ దేవి అభిషేకం,హోమంతో పాటు జరిగిన గణపతి, సుబ్రహ్మణ్య స్వామి,కాలభైరవ హోమాలను నిర్వహించారు.హోమం చుట్టూ ప్రజలందరూ తిరిగి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఎఎస్పి నరసింహ రెడ్డి తదితర నాయకులకు వేద పండితులు ఆశీర్వచనం చేశారు.లోక కళ్యాణార్థం ముత్యంరెడ్డి అభిషేకాలు, హోమం నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే రోహిత్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ప్రతికూలత ఉన్న పక్షంలో అమ్మవారి పూజ,హోమం



నిర్వహిస్తే మంచి జరుగుతుందని సుధీర్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలోఎఎస్పి నంద్యాల నరసింహారెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ లు దేమే యాదగిరి,చిలుక గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాతరావు, రావిపల్లి అమరసేనరెడ్డి,వై. రమేష్ రెడ్డి,లింగంగౌడ్,ఎనిశెట్టి అశోక్ గుప్తా,చింతల స్వామి,సుంకోజు దామోదర్,బండారి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవులపల్లి డివిజన్ లో ఘనంగా దసరా వేడుకలు





**జమ్మి చెట్టుకు పూజ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 13** చెడు ఎంత ప్రభావవంతమైనప్పటికీ..మంచే విజయం సాధిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మైలార్ దేవులపల్లి డివిజన్ పాత ఉడంగడ్డ పల్లే చెరువులోని కట్ట మైసమ్మ, మధుబన్ కాలనీ హనుమాన్ దేవాలయాలలో తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులతో కలిసి శమీ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రావణాసురుని దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. పాలపిట్టని ఎగుర వేసి అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...చెడు ఎంత ప్రభావవంతమైనప్పటికీ..ఎప్పటికీ మంచే విజయం సాధిస్తుందని,అలాగే అడ్డంకులను,కష్టాలను ఎదుర్కొనే శక్తి, సామర్థ్యం ధైర్యం..ఆ దుర్గామాత ప్రజలందరికీ అందించాలని దుర్గామాత ప్రత్యేక పూజలు చేశారు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు,బిజెపి నాయకులు కృష్ణ యాదవ్, రావుల భాస్కర్,శశి రెడ్డి,పాండు యాదవ్, మధువన్ కాలనీ ప్రజలు సామల సతీష్ కుమార్,గోవింద్ రాజు, మహేష్ కుమార్,లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, పాండురంగారెడ్డి, గద్దె యాదగిరి, బబ్లు, అయ్యప్పరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ మోహన్ నాయక్.




**రామయంపేటఅక్టోబర్ 13(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం గోల్పర్తి గ్రామానికి చెందిన వెంకటాపురం శివరాములు ఆర్థిక ఇబ్బందులతో రైలు కిందపడి మృతి చెందిన బాధిత కుటుంబానికి డాక్టర్ మోహన్ నాయక్ ఒక నెలకు సరిపడే 25 కిలోల బియ్యం బస్తాతో పాటు నిత్య సరుకులు రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.అలాగే రామాయంపేట పట్టణంలో ఇటీవల తల్లిదండ్రుల కోల్పోయి అనాథలుగా ఉన్న పవన్ కుమార్,ప్రవళికలకు ఆయన 25 కిలోల బియ్యం బస్తాతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేద కుటుంబాల లో ఆపదలో ఉన్న వారికి తాను ఆర్థిక సాయం అందజేసి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో గూగ్లోత్ శ్రీనివాస్ నాయక్,సురేష్ నాయక్, వార్డు కౌన్సిలర్ మల్యాల కిషన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు..






**శమీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నాయకులు**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 13** విజయదశమి దసరా పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి మైలార్ దేవులపల్లి డివిజన్ పాత ఉడంగడ్డలోని కట్ట మైసమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శమీ పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసి ప్రజలందరికీ ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పాటు చేసిన భారీ రావణాసురుని ప్రతిమకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ స్థానిక ప్రజలతో కలిసి నిప్పంటించారు.ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై రావణదహనాన్ని వీక్షించారు.

అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని టి.ప్రకాష్ గౌడ్ ఆ భగవంతు డిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతిరూపమని.. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.ప్రజలందరికీ ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు.

**విజయదశమి శుభాకాంక్షలు..**

విజయదశమి వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయదశమి శుబాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...విజయానికి ప్రతీకగా విజయదశమిని నిర్వహించుకుంటున్నామన్నారు. మనమంతా ఐక్యంగా ఉండి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, పలుకు చెరువు మహేష్,అనుముల జాన్ పాల్,అరింట్ల విశాల్,కాశిగారి యాదగిరి, సత్యనారాయణ, వివేకానంద, నిరంజన్ నేత, లక్ష్మయ్య గుప్తా,మహిపాల్,మహేష్ రాజ్, గట్టయ్య, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండకల్ గ్రామంలో దుర్గాభవానీ అమ్మవారి నిమజ్జన కార్యక్రమం..




**శంకర్ పల్లి,అక్టోబర్ 13(సూర్యరేఖ)** కొండకల్ గ్రామంలో 10 రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గాభవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని గంగమ్మ ఒడికి అమ్మవారిని చేర్చడానికి ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజలందరి ఉత్సాహంతో విజయవంతమైంది.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు ప్రత్యేకంగా హాజరయ్యారు. ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామానికి చెందిన లింగంను శాలువాతో సత్కరించారు. గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని,తమ భక్తిని వ్యక్తం చేశారు.అమ్మవారి నిమజ్జనానికి సంబంధించి పూజ కార్యక్రమాలు నిత్యం విశేషంగా జరిగాయి. ప్రపంచానికి అమ్మవారి ఆశీస్సులు చేకూ రాలని, గ్రామ ప్రజలు అందరూ కలిసి ప్రార్థించారు.ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సంస్కృతిని పరిరక్షించడంలో యువత మరియు పౌరులు గణనీయమైన పాత్ర పోషించారు.అంతిమంగా, కొండకల్ గ్రామంలో జరిగిన ఈ దుర్గా భవానీ అమ్మవారి నిమజ్జన కార్యక్రమం భక్తి,ఆనందం సామాజిక బంధాల ప్రాధాన్యతను చూపించింది.

## పాలపిట్టను ఎగురవేసిన పల్లె రామచంద్రంగౌడ్..



**రామాయంపేట,అక్టోబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ ఎల్లమ్మ ఆలయంలో పాలపిట్టను ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 17 సంవత్సరాల నుంచి ఆనవాయితీని కొనసాగిస్తూ వస్తున్నామని తెలిపారు.చెడుపై మంచి గెలిచిన శుభ సందర్భంగా విజయదశమి పండగ జరుపుకుంటామని,ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో పాటు పాడి పంటలు పండించి ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు.అలాగే టిపిసి సేవాదళ్ మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు జహీర్ భాయ్ మాట్లాడుతూ...సనాతన ధర్మ రక్షకులకు దసరా పండగ శుభాకాంక్షలు కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవడం కేవలం మన భారత దేశంలోనే సాధ్యమన్నారు.విజయదశమి అని కూడా పిలువబడే దసరా భారతదేశంలో అత్యంత జరుపుకునే హిందూ పండుగలలో ఒకటి,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక,నవరాత్రి తొమ్మిది రోజుల పండుగ ముగింపును సూచిస్తూ దసరా పండుగ జరుపుకుంటారన్నారు.రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయాన్ని అలాగే గేదె రాక్షసుడు మహిషాసురునిపై దుర్గామాత సాధించిన విజయాన్ని స్మరిస్తూ జరుపుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు కలిసి వచ్చే రోజు దసరా అన్నారు.అనేది పురాతన పౌరాణిక కథల వేడుక మాత్రమే కాదు,ఇది ధైర్యసాహసాలు,ధర్మం,భక్తి కాలాతీత విలువలను గుర్తుచేస్తుందని అన్నారు.అది నేటికీ ప్రజలతో ప్రతిధ్వనిస్తుంది."దసరా" అనే పదం సంస్కృత పదాలైన "దశ" (అంటే పది),"హర" (ఓటమి అని అర్థం) నుండి ఉద్భవించింది,ఇది పది తలల రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయాన్ని సూచిస్తుంది.చెడుపై మంచి సాధించిన అంతిమ విజయానికి ప్రతీకగా తొమ్మిది రోజుల పాటు సాగిన భీకర యుద్ధం తర్వాత దుర్గాదేవి మహిషాసురుడిని ఓడించిన రోజును కూడా ఈ పండుగ సూచిస్తుంది.హిందూ సంస్కృతిలో,దసరా ధర్మానికి సంబంధించిన వేడుకగా పరిగణించబడుతుందని అన్నారు.మెదక్ జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ కె విప్లవ కుమార్ మాట్లాడుతూ...అధర్మంపై ధర్మం విజయాన్ని సూచిస్తుంది.ఎంత శక్తివంతమైన దుష్ట శక్తులు కనిపించినా,మంచి ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని,శాశ్వతమైన సత్యాన్ని సూచిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి సిద్ధిరాములు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖలో బెంగాలీల దసరా సందడి

**విశాఖపట్నం :** విశాఖలో ధునిచి నృత్యం తో బెంగా లీలు పూజలు నిర్వహిం చి ఆహ్లాదభరిత వాతావరణంలో సందడి చేశారు. విశాఖలో ఉంటున్న బెంగా లీలతో పాటు ఇతర రాష్ట్రా నికి వచ్చిన బెంగాలీలు కూడా దస రా వేడుకలు అంగరంగ వైభవంగా జరుపున్నారు. దసరాలో దుర్గమ్మ పూజ అంటే బెంగాలీకు స్పెషల్. ప్రపంచం నలుమూల నుండి ఒకే చోట చేరి కుటుంబం అంతా కలిసి ఈ దసరా పండుగ అమ్మవారు వద్దపూజలు జరుపుకుంటారు. సరదాగా కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. ముఖ్యం గా ఉత్సవాల్లో వారి నృత్యాలు ఈ వేడుకలకు హైలెట్ గా నిలుస్తాయి. దుర్గమ్మ పూజ అంటే బెంగాలీలు ధునిచి నృత్యం అనాదిగా వస్తున్న ఆచారం అని నిర్వాహకులు అంటు న్నారు. సాంప్రదాయం వస్త్రాలు కుర్తాలు చీరలు ధరించి , పురుష లు స్త్రీలు కలిసి డాక్ శబ్దంతో ఈ నృత్యం చేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది.ఈ సారి కూడా ధూమ్ ధామ్ గా వేడుకలు నిర్వ హించి వారి భక్తిని చాటుకున్నారు.

## 17 వేల మంది ఉద్యోగులపై వేటు వేసిన బోయింగ్ సంస్థ

విమానయాన దిగ్గజ సంస్థ బోయింగ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారీ స్థాయిలో ఉద్యోగుల్ని తొలగించింది సంస్థలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఈ మేరకు సంస్థ సీఈవో ఉద్యోగులకు ఈమెయిల్ పంపారు. సియాటెల్ ప్రాంతంలో 33,000 మంది కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.

